ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16+4
గురువారం 16 ఆగస్టు 2018



## జేఎన్టీయూకేలో వేడుకలు

జేఎన్టీయూకే, ఆగస్టు 15: భారతదేశం లౌకికవాదంతో అన్ని రంగాల్లో దూసుకువెళుతోందని జేఎన్టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం తెలిపారు. వర్సిటీలో బుధవారం స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెక్టార్ పూర్ణానందం జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, 8 జిల్లాల నుంచి విచ్చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.



వేడుకల్లో మాట్లాడుతున్న జేఎన్టీయూకే రెక్టార్

సాక్షి 24/7
తూర్పుగోదావరి
గురువారం 16-8-2018



జేఎన్‌టీయూకేలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న రెక్టార్ పూర్ణానందం

బాలాజీచెరువు: స్వాతంత్ర్య ఉద్యమకారులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో బుధవారం 72వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయజెండాను ఆవిష్కరించి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి ప్రసంగించారు. వర్సిటీ డైరక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.